డిసెంబర్ 09, 2005

ఆర్‌బిఐ/2005-06/231

డిఎన్‌బిఎస్. (పిడి) సిసి. నం. 60/02-01/2005-06

అన్ని నాన్ బ్యాంకింగ్ ఫైనాన్సియల్ కంపెనీలు (ఎన్‌బిఎఫ్‌సి లు)

మిసిలేనియస్ నాన్ బ్యాంకింగ్ కంపెనీలు (ఎమ్ఎన్‌బిసి లు) మరియు

రెసిడ్యుయరీ నాన్-బ్యాంకింగ్ కంపెనీలు (ఆర్ఎన్‌బిసి లు)

ఆర్యా,

**పబ్లిక్ డిపాజిట్ లేదా డిపాజిట్ల యొక్క గడువు ముందస్తు చెల్లింపు**

పై శీర్షికలో పేర్కొన్న విషయానికి సంబంధించి, మాచే జారీ చేయబడిన సర్క్యులర్ డిఎన్‌బిఎస్ (పిడి) సిసి. నం. 44/02.01/2004-05, తేది. అక్టోబర్5, 2004 ను పరిశీలించండి. పై పేర్కొన్న సర్క్యులర్‌లోని పేరాగ్రాఫ్ 3(5)లో అన్ని డిపాజిట్ ఖాతాలు గడువుకు ముందస్తుగా తిరిగి చెల్లింపు చేయడానికి గాను అన్ని డిపాజిట్‌లను కలిపి, ఒకే ఒక డిపాజిట్ ఖాతాగా పరిగణింపవలసి ఉంటుంది.

2. పై క్లాజులో తెలిపిన విధంగా డిపాజిట్ల ఏకీకరణ సమస్యలున్న ఎన్‌బిఎఫ్‌సి/ఆర్ఎన్‌బిసి/ఎమ్ఎన్‌బిసి విషయంలో మాత్రమే అనువర్తింపజేసి సవరింపబడిన స్థితిగతులను వెల్లడి చేస్తుంది. సవరింపబడుతున్న నోటిఫికేషన్ నంబర్లు 182-184తో పాటు ఈ దిగువ పేర్కొన్న నోటిఫికేషన్ నంబర్లు కూడా సవరింపబడినవి.

ఎ) డిఎఫ్‌సి. 118/డిజి (ఎస్‌పిటి) - 98, తేది జనవరి 31, 1998

బి) డిఎఫ్‌సి. 55/డిజి (ఒ) - 87, తేది మే 15, 1987 మరియు

సి) డిఎన్‌బిసి. 39/డిజి (హెచ్) - 77, తేది జూన్ 20, 1977

(ఈ రోజు వరకు సవరింపబడినవి) ఈ లేఖ వెంట మీకు సంబంధించిన సమాచారం మరియు శ్రద్ధగా పరిశీలించి, అమలు పరచే నిమిత్తం జతపరచడమైనది.

3. ఆవిధంగా, అన్ని డిపాజిట్ ఖాతాల ఏకీకరణ క్లాజు ఒకరే వ్యక్తి/డిపాజిటర్ యొక్క మొదటి పేరుతో అదే సామర్థ్యంతో ఉన్న డిపాజిట్లను, గడువుకు ముందస్తు చెల్లింపు/ఋణాల మంజూరు ఈ రెండింటిలో ఏ అంశానికి సంబంధించి అయినా గానీ, రూ.10,000/- వరకు ఉన్నట్లయితే సమస్యల్లోవున్న ఎన్‌బిఎఫ్‌సి/ఆర్ఎన్‌బిసి/ఎంఎన్‌బిసి విషయంలో మాత్రమే చెల్లించడానికి అనువర్తింపజేయబడుతుంది.

4. డిపాజిటర్ మరణించిన సందర్భంలో, సమస్యల్లోవున్న ఎన్‌బిఎఫ్‌సి/ ఆర్ఎన్‌బిసి/

ఎంఎన్‌బిసి డిపాజిట్/పబ్లిక్ డిపాజిట్‌లను లాక్-ఇన్ పిరియడ్ ఉన్నప్పటికీ డిపాజిట్/పబ్లిక్ డిపాజిట్ ఏకీకరణ లేకుండానే తిరిగి చెల్లించవలసి ఉంటుంది.

5. మీ కంపెనీ యొక్క రిజిస్టర్ కార్యాలయం నెలకొని ఉన్న నాన్ బ్యాంకింగ్ పర్యవేక్షణ విభాగం యొక్క పరిధికి సంబంధించిన భారతీయ రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం వారికి అందినట్లుగా తెలియజేయండి.

మీ విధేయుడు

(పి. కృష్ణమూర్తి)

చీఫ్ జనరల్ మేనేజర్-ఇన్‌ఛార్జి